## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# కాంగ్రెస్‌తో కన్నీళ్లే..

- 24గంటల కరెంటుపై హస్తం నేతల అక్కసు
- మూడు గంటలే చాలంటున్న కాంగ్రెస్‌ను తరిమేస్తాం..
- బీఆర్ఎస్‌తోనే నాణ్యమైన కరెంటు, రందిలేని వ్యవసాయం
- సీఎం కేసీఆర్ హయాంలోనే పచ్చబడ్డ భూములు
- మరోసారి సారు..'కారు'నే గెలిపిస్తామంటున్న అన్నదాతలు





### కాంగ్రెస్‌వి దోకేబాజ్ మాటలు

రైతులకు 3 గంటల కరెంట్ దేనికీ సరిపోదు. ఏ అవగాహనతో కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా చెబుతుందో అర్థం కావడం లేదు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో రైతు నిబ్బరంగా పొలాలకు నీరు పారిచుకుంటూ రాత్రి వరకు ఇంటికి చేరుకుంటున్నాడు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు ఎక్కువైతాయ్. విద్యుత్ ప్రమాదాలు జరగడం మళ్లీ షురూ అయితది. ఏ రైతుకు కూడా 10హెచ్‌పీ మోటారు అవసరం లేదు. ఈ ప్రాంతంలో ప్రతి రైతూ 3 నుంచి 5 హెచ్‌పీ మోటర్లే వాడుతున్నారు. కాంగ్రెస్ 10 హెచ్‌పీ మోటార్లను తెరపైకి తేవడం వారి అవివేకానికి నిదర్శనం. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవు. రైతులు కరెంట్ కోసం రాత్రిపూట పొలాల వద్దకు వెళ్లక తప్పదు. కాంగ్రెస్ దోకేబాజ్ మాటలను రైతులు నమ్మే స్థితిలో లేరు.

**సుంకెట రమేశ్‌రెడ్డి, రైతు, న్యావనంది**

### రాత్రిపూట కరెంట్ ఇస్తే మళ్లీ కష్టాలే



కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు రాత్రి పూట కరెంట్ ఇస్తుండె. రాత్రిపూట పొలం కాడికి భయం భయంతో వెళ్లేవాళ్లం. పాములు, తేళ్లతోని ఇబ్బంది పడ్డం. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నది. దీంతో పొద్దుందాక పొలం కాడికి వెళ్లి సాయంత్రం వరకు క్షేమంగా తిరిగి వస్తున్నాం. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాకు కష్టాలు తప్పవు. రైతుల గురించి ఆలోచించిందే తెలంగాణ ప్రభుత్వం. మా రైతులకు కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలి.

**-మోహన్‌రెడ్డి, రైతు, చిన్న వాల్గోట్**

### కాంగ్రెస్‌ను నమ్మితే కటిక చీకట్లే..



తెలంగాణ అచ్చినంక కరెంట్ కష్టాలు తప్పినయ్. సాగుకు 24 గంటలు ఉచితంగా కరెంట్ అందుతున్నది. సీఎం కేసీఆర్ సార్ రైతు బంధు, రుణమాఫీ చేస్తుండు. రైతు మరణిస్తే రూ.5లక్షల బీమా కూడా ఇస్తున్నారు. కాంగ్రెసోళ్లు పంటల సాగుకు 3 గంటల కరెంట్ సరిపోతుందని చెబితే మళ్లీ కష్టాలు షురూ అయినట్లే. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే లక్ష వరకు ఖర్చయితది. ఆ ఖర్చు ఎవరు భరిస్తారు ? బీఆర్ఎస్ సర్కారు రైతుల కష్టాలను కడ తేర్చుతున్నది. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 3 గంటల కరెంట్ ఇస్తే పంటలు పండించడం గగనమే. వాళ్లను నమ్మేందుకు మేం పిచ్చోళ్లం కాదు. మా బతుకలను బాగు చేసేటోళ్లకే మేం అండగా ఉంటాం.

**-సుడాల రాములు, రైతు కొండాపూర్**

### రేవంత్‌రెడ్డివి సోయిలేని మాటలు



రేవంత్‌రెడ్డివి సోయిలేని మాటాలు తెలంగాణ వచ్చినంక కరెంట్ కష్టాలు తప్పినయ్. సాగుకు 24 గంటలు ఉచితంగా కరెంట్ అందుతున్నది. సీఎం కేసీఆర్ సారు రైతుబంధు, రుణమాఫీ చేస్తుండు. దురదృష్టవశాత్తు రైతు మరణిస్తే రూ.5లక్షల బీమా కూడా ఇస్తుండు. కాంగ్రెసోళ్లు పంటల సాగుకు 3 గంటల కరెంట్ సరిపోతుందని చెబితే మళ్లీ కష్టాలు షురూ అయినట్లే. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే లక్ష వరకు ఖర్చయితది. ఆ ఖర్చు ఎవరు భరిస్తారు ? బీఆర్ఎస్ సర్కారు రైతుల కష్టాలను కడ తేర్చుతున్నది. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 3 గంటల కరెంట్ ఇస్తే పంటలు పండించడం గగనమే. వాళ్లను నమ్మేందుకు మేం తిక్కోళ్లమేం కాదు. మా బతుకులను బాగు చేసేటోళ్లకే మేం అండగా ఉంటాం.

**భాస్కర్‌రెడ్డి, రైతు, నారాయణపేట**

### కాంగ్రెస్ వాళ్లు కరెంట్ ఇవ్వలేరు



కాంగ్రెసోళ్లు కరెంట్ సక్కగిస్తే ఆళ్లే ఆధికారంలో ఉండెటోళ్లు. ప్రజలు వాళ్ల మాటలు నమ్మడం లేదు. ముఖ్యంగా రైతులు కేసీఆర్ సార్ నాయకత్వాన్నే నమ్ముతున్నారు. పక్కన కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచింది. అక్కడే కరెంట్ సక్కగా ఇవ్వనోళ్లు తెలంగాణలో గెలిస్తే ఇస్తామని చెబితే ఎవ్వడూ నమ్మడు. రైతులకు నీళ్లు, కరెంట్ పెట్టుబడికి సాయం కేసీఆర్ సారే ఇచ్చిండు. అన్నం పెట్టినోడిని విడిచి పెట్టి, సున్నం పెట్టేవాడి మాటలు నమ్మం. రైతు రాజ్యంగా ఉంది మన కేసీఆర్ పాలన. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు బాగున్నాయి

**తారాసింగ్ నాయక్, రైతు, న్యాకతండా**

### నాణ్యమైన కరెంటుతోటి మోటర్లు రిపేర్‌కు అస్తలేవు



3 గంటల కరెంట్ ఇస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. 3 గంటల్లో ఎకరం భూమి ఎట్లా తడుస్తది. ఎకరం భూమిని తడపాలంటే కనీసం 5 హెచ్‌పీ మోటరుతో 5 గంటలకు పైగా పడుతుంది. 3 గంటల కరెంట్ ఇస్తే ఒకే టైంలో రైతులు మోటర్లు స్టార్ట్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడుతుంది. అక్కడి నుంచి సబ్‌స్టేషన్లు, గ్రిడ్‌పై భారం పడి పేలిపోయే ప్రమాదముంది. 24 ఏండ్లుగా మోటరు మెకానిక్‌గా పని చేస్తున్నాను. సమైక్య రాష్ట్రంలో కరెంట్ కష్టాలతో అధికంగా మోటర్లు కాలిపోయేవి. నెలకు దాదాపు 20 నుంచి 25 వరకు మరమ్మతులు చేసేటోడ్ని. తెలంగాణలో 24 గంటలు నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తుండడంతో నెలకు 4 మోటర్లు మాత్రమే మరమ్మతు చేస్తున్నాం. అవి కూడా కరెంట్ తీగలు, చెట్ల కొమ్మల కారణంగా కాలిపోతున్నాయి. మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులు పంటలు పండించుకోలేరు. పంటలు చేతికందక నష్టాల బారిన పడే ప్రమాదం కూడా ఉంది.

**-చెంచురెడ్డి, డిచ్‌పల్లి ఆర్ఎస్**

### 3 గంటల కరెంట్‌తో ఒక్క మడి కూడా తడవదు



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ చాలని చెప్పడం విడ్డూరంగా ఉంది. 3 గంటల కరెంటు ఇస్తే ఒక్క మడి కూడా తడవదు. నేను ఐదెకరాల భూమి సాగు చేస్తున్నా. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో మోటర్ల ద్వారా పంటలు బాగా పండిస్తున్నా. కాంగ్రెసోళ్ల మాటలతో మళ్లీ పాతరోజులే వస్తాయని భయమేస్తుంది. అప్పట్లో రాత్రిపూట కరెంట్‌తో పొలాలకు వెళ్లాల్సి వచ్చేది. ఆ కష్టాలు అనుభవించాం. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కరెంట్ కష్టాలు లేకుండా సాఫీగా సాగు చేసుకుంటున్నాం. కరెంట్ కష్టాలు తెచ్చే పార్టీలను మేం నమ్మం. 45 ఏండ్లు వారితో పడ్డ కష్టాలు చాలు. మళ్లా ఆళ్లను నమ్ముతమా.ప్రజలను మోసం చేసేందుకే అడ్డగోలు మాటలు చెబుతుండ్రు. 3 గంటలు వద్దు 24 గంటలే ముద్దు

**-నరేందర్‌రెడ్డి, రైతు, కొండూర్**